# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 18 మే, 2025 | పేజీలు : 06


## లక్ష్మి నారాయణ మృతి సిపిఐకి తీరనిలోటు



వివరాలు మెయిన్‌లో...

# అందరూ మెచ్చిన.. నచ్చిన చట్టమే భూ భారతి

### భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం

### రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి /చిలిపి చెడ్ :** భూ సమస్యలకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించేందుకే వేలాది మంది రైతులు అందరూ నచ్చిన మెచ్చిన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా చిలిపిచెడు మండలం శీలంపల్లి రైతు వేదిక వద్ద భూభారతి చట్టం సదస్సుకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర పిశరీస్ చైర్మన్ మెట్టు సాయి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయన్నారు. చిలప్‌చేడు మండలంలో ఉన్న 16 రెవెన్యూ గ్రామాల్లో 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ 2వ తేదినాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు సూచన చేశారు. ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్‌కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికావద్దన్నారు. మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు.. ఈరోజు సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం తరపున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు. దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారనీ అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగు న్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని

తరువాయి 2లో

# ఫల పరిశోదన స్థానంలో మామిడి రకాల ప్రదర్శన



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని సంగారెడ్డిలోని ఫల పరిశోధన స్థానంలో రెండు రోజులుగా మామిడి రకాల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరిక్రాంతి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేసి 280 రకాల మామిడి పండ్లను వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంత మంచి పరిశోధన స్థానం ఉండడం మన జిల్లాకు ఎంతో గర్వకారణమన్నారు. ఇంకా మరెన్నో పరిశోదనలు చేసి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సైంటీస్టులకు సూచించారు. అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు యూనివర్సిటీలో చదువుతున్న ఎంఎస్సీ ,పిహెచ్డీ విద్యార్థులతో కోర్సుకు సంబందించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫల పరిశోధన స్థానం హెడ్ సుచిత్ర సైంటిస్ట్ హరికాంత్ నితీష్, హర్టికల్చర్ విద్యార్థులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులు ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**ప్రజాపక్షం/చేర్యాల:** పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. మండల పరిధిలోని చెరవేణి గ్రామంలోని సిపిఐ గ్రామ శాఖ 3వ మహసభను శనివారం నిర్వహించారు. ఈ సంధర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బింగి దుర్గయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ మండల కమిటీ అధ్యక్షులు కర్రే ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా అందె అశోక్ హజరై పాల్గొని మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఆవిర్భవించిన సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ దేశ వ్యాప్తంగా అలుపెరుని పోరాటాలు నిర్వహించి కష్ట జీవుల పక్షపాతిగా నిలిచిందని అన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ శాఖ కమిటీని ఎన్నికున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా ఎగుర్ల ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా బస్వరాజు నాగరాజు, ఎండి.హబీబ్, కోశాధికారిగా బండారి కనుకయ్య,సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఏగుర్ల నరేష్,ప్ర.ఆర కార్యదర్శిగా తరిగొప్పుల రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా కర్రే స్వామి, పొలబోయన యాదగిరి, బియ్య బాలరాజు. తాడురి శ్రీనివాస్, తుప్పతి రాజలింగం, బస్వరాజు బాలనర్సు తదితరులు ఎన్నికయ్యారు.

## సిపిఐ జిల్లా మహాసభల వాల్ పోస్టర్‌ల విడుదల




వివరాలు మెయిన్‌లో...

# నా బలం బలగం మీరే




**ప్రజాపక్షం/నెక్కొండ:** నా బలం బలగం మీరే అని కార్యకర్తలను ఉద్దేశించి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో నెక్కొండ, చెన్నారావుపేట ఖానాపూర్, మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థల ఎన్నికల విస్తృత సాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశాంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో ఇంకా బలంగా ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ,రాబోయే స్థానిక సంస్థల్లో ప్రతిపక్ష పార్టీలకు అవకాశం లేకుండా క్లీన్ చేయాలని అందుకోసం ప్రతి కార్యకర్త విశేష కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి ప్రజాహిత కార్యక్రమాలని ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు చేస్తున్న మోసపూరిత తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ప్రజల చేత ఖండించాల్సిన అవసరం ఉంది అన్నారు. నిజమైన కార్యకర్తలు పార్టీ కోసం పని చేసే వారిని, పార్టీ గుర్తుంచుకొని వారికి సంచిత అవకాశం స్థానం ఇస్తుందని కార్యకర్తల సేవలను విస్మరించిన నాడు నాయకులే కాని పార్టీలకే కానీ మనుగడ ఉండదని ఆయన గుర్తు చేశారు. నా బలం బలగం మీరే నని ఆయన అన్నారు. ఆనాడు పార్టీలోని కొందరు చేసిన తప్పిదం వల్ల పార్టీ టికెట్ రాకుండా చేసారు .అయినా స్వతంత్ర అభ్యర్థిగా మీరందరూ నన్ను గెలిపించారు ,.నేడు పార్టీ శాసనసభ్యుడిగా గెలిపించారు. ఇదంతా మీ అందరి ఆశీర్వాదంతోనే జరిగిందని అందుకే నా బలం బలగం మీరే అని ఆయన మరో మారు గుర్తు చేశారు. మీకోసం నేను అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ శ్రేణులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. టిపిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ , మేడి రవిచంద్ర,, జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, లు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకులు దొంతి మాధవరెడ్డి అని మాధవ రెడ్డి ని పార్టీ ఆయన సేవలను గుర్తించి సముచిత స్థానం ఇస్తుందని కార్యకర్తలకు శుభవార్తను ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పదవుల్లో ఉన్న నేతలు అభ్యర్థులను వందకు వందశాతం ఏకాభిప్రాయంతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని నేతలు అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ,నెక్కొండ, నర్సంపేట ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని స్పష్టం చేశారు. జూన్ 2 తారీకు వరకు రెవిన్యూ అధికారులను నియమిస్తామన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భూ భారతి ద్వారా రైతుల యొక్క దీర్ఘకాల భూ సమస్యలు పరిష్కారం కానున్నాయన్నారు. మెదక్ జిల్లాలో భూ భారతి పైలేట్ ప్రాజెక్టు కింద చిలిపిచెడ్ ఎన్నిక అయిందన్నారు. మే 5 నుండి 14వరకు చిలిపిచెడ్ మండలంలోని అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల ద్వారా దరఖాస్తులు తీసుకున్నమన్నారు. అనంతరం ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ మొదటగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలన్నారు. అదే విధంగా ఇంతక ముందు ధరణి లో రిజిస్ట్రేషన్ కొరకు "చాలాను" కట్టి మళ్ళీ అనుకోని కారణాల వల్ల అట్టి రిజిస్ట్రేషన్ ను క్యాన్సిల్ చేసుకుంటే, అట్టి డబ్బులు తిరిగి రావడం లేదన్నారు. నక్ష "బాట" లను చాలా మంది కబ్జా చేసినారు వాటిపైన దృష్టి సారించి, వాటిని పరిష్కరించాలన్నారు. తదనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని గౌతపూర్, నవాబ్ పేట్, రత్నపూర్, కొంగోడు, తదితర గ్రామాలలో దీర్ఘా కాల రెవిన్యూ సమస్యలు ఉన్నాయి వాటిని ప్రత్యేక "కేసు" కింద తీసుకోని వాటిని పరిష్కరించాలన్నారు. వాటితో పాటు అసైన్డ్ మెంట్ కమిటీ ని ఏర్పాటు చేయాలన్నారు. చిలిపి చెడ్ మండలం నూతనంగా ఏర్పాటు అయినా మండలం కావున ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాలు అన్ని అద్దె భవనాల లోనే కొనసాగుతున్నాయన్నారు కావున నూతన భవనాలు మంజూరు చేయాలన్నారు. వాటితో పాటు నర్సాపూర్ ఆర్డీఓ, కౌడిపల్లి ఎమ్మార్వో కార్యాలయాలు కూడా మంజూరు చేయాలన్నారు. అదే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కొంతమేరకు అసంపూర్తిగా ఉన్న వారిని పూర్తి స్థాయిలో పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణి చేయాలన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నూతనంగా ఏర్పడిన 15 మండలాల్లో కూడా ఎక్కడ కూడా ప్రభుత్వ కార్యాలయాల భవనాలు ఏర్పాటు కాలేదు కావున మెదక్ జిల్లాలో ఏర్పాటు అయినా అన్ని మండలాల్లో నూతన ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**రైతులతో మంత్రి ముఖాముఖి...**

చిలిపిచెడ్ లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో మంత్రి రైతులతో ముఖా ముఖి నిర్వహించి, రైతుల సమస్యలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారి ద్వారా ఆ యొక్క సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. మెదక్ ఆర్డిఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, నర్సాపూర్ తాసిల్దార్లు శ్రీనివాస్, ఆంజనేయులు,సహదేవ్ ఆర్ఐ లు శ్రీహరి, సునీల్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్ పట్టణంలోని కురుమవాడలో జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్న సమస్యకి పోలీస్ స్టేషన్‌కి, కోర్టు పరిష్కార మార్గం కాదని, మీ సమస్యలు మీ ప్రేరణతో, మీ నిర్ణయంతో మీరే పరిష్కరించుకోవచ్చని అలా పరిష్కరించుకోవడానికి ఈ మధ్యవర్తిత్వ కేంద్రం చాలా సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, మధ్యవర్తి ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఫార్మర్ రిజిస్ట్రీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారిని జ్యోతి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని పట్టా పాసు పుస్తకాలు ఉన్న ప్రతీ రైతు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని తెలిపారు.మహాదేవపూర్,మండల రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో,పలిమెల రైతులు రైతు వేదికలో తమ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అతెలిపారు.కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేస్తూ ఆధార్ కార్డు లాగే ప్రతీ రైతులకు గుర్తింపు కార్డులు కెటాయిస్తుందని తెలిపారు.రైతులకు సంబందించిన భూ వివరాలతో కూడిన సమాచారంతో ఈ రిజిస్ట్రీని నిర్వహిస్తోందని,కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేస్తుందని తెలిపారు,పిఎం కిసాన్ లబ్దిదారులు తదుపరి లబ్ది పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీని తప్పని సరి చేస్తూ మార్గదర్శకాలను రూపొందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా
# కావటి యాదగిరి ఎన్నిక

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కంచనపల్లిలో కురుమ సంఘం భవనంలో సీపీఐ పార్టీ మండల నూతన కమిటీని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికలలో భాగంగా సీపీఐ మండల కార్యదర్శిగా కావటి యాదగిరి, సహాయ కార్యదర్శిగా కందుకూరి మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యులుగా పసుల దానియేల్, మడిగంటి సోమయ్య, అబ్బయ్య, జెనిగల అంజయ్య, గుండ్ల మురళి, ఎల్లయ్య, జయమ్మ, శ్రీనివాస్, అశోక్, రాములు, మల్లేశం, నాగేశ్వర రావు, కోమటిరెడ్డి, నర్సిరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా హనుమాన్‌నగర సంకీర్తన

**ప్రజాపక్షం/చొప్పదండి :** హనుమాన్ మాలధారణ స్వాములు ఆద్వర్యంలో పట్టణంలో నగర సంకీర్తన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ నగర సంకీర్తన పాత హనుమాన్ దేవాలయం నుంచి మొదలుకొని గ్రామ వీధుల గుండా తిరిగి శ్రీభక్తాంజనేయ దేవాయలం వరకు కొనసాగింది. నగర సంకీర్తనకు స్త్రీలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ఆంజనేయస్వామికి కొబ్బరికాయలు కొడుతూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆంజనేయ స్వామి తన ఇంటికి వచ్చినట్లు భావించుకున్నారు. డిజె పాటలతో, స్వాముల నృత్యాలతో జై శ్రీరామ్ అనే నినాదాలతో పట్టణ పురవీధులు మారుమోగాయి. స్వాముల దాహం తీర్చేందుకు చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మజ్జిగ అందించారు. అనంతరం భక్తాంజనేయ దేవాలయం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో అభిషేకం నిర్వహించారు. ఈ సంధర్భంగా హనుమాన్ స్వాములు మాట్లాడుతూ ఈ నగర సంకీర్తనకు వివిధ రకాలుగా సహకరించిన దాతలకు ఆ భగవంతుని కృపకటాక్షాలు వారి కుటుంబానికి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో 150 మంది హనుమాన్ మాల ధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# నూతన వధువును ఆశీర్వదించిన పల్లా సుందర్ రాంరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని నిర్మాల గ్రామానికి చెందిన మేడ బిక్షపతిసుశీల దంపతుల కూతురు నందినిని వారి ఇంటికి వెళ్లి నూతన వదువును బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులున్నారు.

# రైతులను, కార్మిక వర్గాలను శ్రమ దోపిడీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** రైతులను, కార్మిక వర్గాలను కేంద్ర ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. శనివారం సీపీఐ నాల్గవ మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ సీనియర్ నాయకులు ఎడ్ల నారాయణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది సాయన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, యాకూబ్, సోమయ్య, తిరుపతిరెడ్డి, ఎల్లయ్య, ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఖిలాషాపూర్‌లోని కెజిబివిని అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వ నిర్ణయం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గల కస్తూర్బా బాలికల విద్యాలయంను అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ హేమలత తెలియజేశారు. అందులో భాగంగా ప్రభుత్వం ఈ ఏడాది ఇంటర్మీడియట వరకు పొడగిస్తూ ఒకేషనల్ కోర్స్ (ఎంఎల్టీ) మంజూరు చేసింది. ఎంఎల్‌టీ కోర్సులో 40 సీట్లు కెటాయించినట్లు ఆమె తెలిపారు.

# యువతిని మోసం చేసిన యువకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తరిగొప్పులకు చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి ఆమెతో శారీరకంగా కలిసి గర్బవతిని చేసి పెళ్లి చేసుకోకుండా వేరే అమ్మాయితో పెళ్లి ఫిక్స్ చేసుకున్న తరిగొప్పులకు చెందిన కోనేటి మణికంఠ అనే వ్యక్తిపై బాధిత యువతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ శ్రీదేవి కేసు నమోదుచేశారు. ధర్యాప్తులో భాగంగా అతన్ని అరెస్టుచేసి జ్యుడీషియల్ కస్టడీ గురించి కోర్టులో ఎస్ఐ హాజరుపరిచారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్



**ప్రజాపక్షం/కరీంనగర్ :** వివిధ కారణాలతో అ నారోగ్యాలతో గురై ఆర్థి కంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నా రు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చె క్కులను లబ్దిదారులకు నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధప డుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపద్బంధుగా ఉపయోగపడుతుందన్నారు. నగర కాంగ్రెస్ కార్యా లయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్య మంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్య లను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. సీఎంఆర్‌ఆఫ్ చెక్కులు పొందిన వారిలో మాచర్ల పద్మ, బాకారపు మాలతి, చందా రేణుక, జయసుధ, జుబేదా బేగం, శామీన్ బేగం, తప్పట్ల నరేష్, వూకంటి ఆనంద్ రెడ్డి, గొడుగు మల్లయ్య తదితరులున్నారు. కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, ఖలీల్, షెహన్షా, లక్కీరెడ్డి, కిరణ్ రెడ్డి, అనిల్, జూపాక సుదర్శన్, రాజకుమార్,పాల్గొన్నారు.



# మంత్రిని సన్మానించిన కాంగ్రెస్ నేత శ్రీనివాస్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సిద్దిపేట సీనియర్ కాంగ్రెస్, మాజీ పట్టణ అధ్యక్షుడు గుండెటి శ్రీనివాస్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. సిద్దిపేట నియోజక వర్గం కాంగ్రెస్ పరిస్థితిని మంత్రి దామోదర రాజనర్సింహకు వివరించారు. నామినేటెడ్ పదవులు, మార్కెట్ కమిటి చైర్మన్లు, సుడా చైర్మన్, తదితర పదవులను భర్తీ చేయాలని కోరాగా.త్వరలోనే భర్తీ చేస్తామని హామీనిచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రసుల్‌బాబ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు



జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** ఈ నెల 22 తేదీ నుండి 28 వరకు జరగనున్న ఇంటర్ సప్లీమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్ మీడియట్ అధికారులు పోలీస్ శాఖ ,రెవెన్యూ శాఖ, వైద్య శాఖ ,పోస్టల్ శాఖ ఇతర సంబందిత శాఖల అధికారులతో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయామండలాలలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలు పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షా నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షలో జంబ్లింగ్ సిస్టం ఉండడం వల్ల పరీక్ష కేంద్రాలను విద్యార్థులు ముందే తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అర గంట ముందే రావాలన్నారు. ఒక రోజు ముందే పరీక్షా కేంద్రం చిరునామా తెలుసుకని ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆదివారం కూడ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ పోన్లు అనుమతి లేదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల మొబైల్ పోన్లో భద్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ అధికారులు పోలీస్ రెవెన్యూ అధికారులతోనూ సంబందిత జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్ లకు కూడా సెల్పోన్ అనుమతి లేదన్నారు. చీఫ్ సూపరెంటెండెంట్ అధికారులు ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఇంటరీ,సప్లమెంటరీ పరీక్షలు జరిగేలా ఇంటర్మీడియట్ విద్యాదికారులు ఆయా మండల తహసీల్దారులు ఇతర సంబందిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదుర్కొకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చెట్టాలని ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐఇఓ గోవిందరావు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లు బలోపేతం అయితేనే విద్యార్థులు బలోపేతం

✻ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం చేపట్టిన ఉన్నత పాఠశాల, టీచర్ల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ మనుచౌదరి శనివారం సందర్శించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించబడుతున్న గణితం, ఆంగ్లం, ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. ఆనంతరం మట్లాడుతూ టీచర్లు బలోపేతం అయితే పిల్లలు బలోపేతం అవుతారన్నారు. తద్వార ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. శిక్షణలో భాగంగా కంటెంట్, ఐసిటి, మెథడాలజీ, సంబంధించిన ఇచ్చినటువంవటి అంశాలను చక్కగా తెలుసుకొని వాటిని పాఠశాలల్లో అమలు చేయాలని సూచించారు. అంతేగాకుండ ఆంగ్ల ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు విస్తృతంగా చదివేల ప్రోత్సహించి వీలైనంత మటుకు గ్రామర్, స్పోకేన్ ఇంగ్లీష్ అంశాలపై దృష్టి పెట్టి పిల్లవారు స్వీయ పాఠకుడు అయ్యేలా శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు. గణిత ఉపాధ్యాయులు, లాజికల్ మాథమెటిక్స్‌పై దృష్టి పెట్టి గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మరింత నైపుణ్యమంతులుగా తయారు చేసేలా, శిక్షణ పొందుతూ చక్కని ప్రణాళికతో బోధిస్తూ శిక్షణ ఆనంతరం వాళ్లలో వచ్చిన మార్పును ,ఏలాంటి ప్రాక్టిస్ చేస్తున్నారని, అన్న ఆంశాన్ని ఇంపాక్ట్ స్టడీలాగా నిర్వహించి రాబోయే కాలంలో మరింత నైపుణ్యవంతమైన శిక్షణ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం గూడురు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీగురుపీఠంలోని శ్రీదత్తాత్రేయమహాస్వామి, శ్రీషిరిడిసాయినాథ విగ్రహాల ప్రాణప్రతిష్ఠ జూన్ 5వ తేదిన శ్రీగురుపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ విగ్రహాల ప్రతిష్టా మహోత్సవాలకు శనివారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎఫ్ఎసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలసి శ్రీగురుపీఠం చైర్మన్ శివకుమార్ గౌడ్ రాష్ట్ర మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, శ్రీనివాస్ గౌడ్‌లకు ఆహ్వానపత్రికలు అందజేశారు. అదేవిధంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు రాజేందర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ ఛైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, ఆత్మకమిటి మాజీ ఛైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, తాటికొండ రాజశేఖరౌడ్ తదితరులు ఉన్నారు.

# బాలవికాస్ "సేవలు అభినందనీయం"



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** బాల వికాస సేవలు అభినందనీయం అని, స్వచ్ఛమైన త్రాగునీరును దోపిడికి వ్యతిరేకంగా నిస్వార్థంగా అందిస్తూ, గ్రామ ప్రజలకు 5సంవత్సరాల కాలంగా సేవలను అందిస్తున్నా బాల వికాస్ యాజమాన్యంను, ఆ ప్లాంట్ నిర్వాహకులను స్థానిక నేత, జనగామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, గ్రామ తాజామాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మిసాగర్ ముదిరాజ్ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పటుచేసిన "బాల వికాస్" సేవా సంస్థ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు గ్రామస్తులతో కలసి జనగామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, గ్రామ తాజామాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మిసాగర్ ముదిరాజ్‌లు వేరువేరుగా నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు గత ఐదు సంవత్సరాలుగా విజయవంతంగా నాన్యమైన త్రాగునీటిని అందిస్తూన్న నిర్వాహకులను, బాలవికాస యాజమాన్యంకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ కమిటీ సభ్యులు గంగుల యాదగిరి, యాసరేని నర్సింహులు, ఎం.గోపాల్ రెడ్డి, మైసయ్య, మౌనిక, ఎల్లమ్మతో పాటుగా గ్రామపంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమం సంఘం పనిచేస్తుంది




మున్నూరుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి:** మున్నూరకాపుల అభివృద్ధి లక్ష్యంగా మున్నూరుకాపు సంక్షేమ సంఘం పనిచేస్తుందని ఆ సంగం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి నియోజక వర్గానికి ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసి ఎన్నికలు చేపడుతామన్నారు. కాగా అన్ని గ్రామాల మున్నూరుకాపుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఇందులో ఓటు హక్కు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్నూరుకాపు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్రనేత పాల సాయిరాం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎల్లం, పట్టణ కార్యదర్శి ఆకుల బాలయ్య, కోశాధికారి ఆకుల రాజయ్య, కాసర్ల మురళి. కోశెట్టి పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైనాయి. వైశాఖ బహుళ పంచమి శనివారం 6గంటలకు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఉత్సవాలు ఆరంభించారు. సిద్దిపేట వెంకటేశ్వరాస్వామి స్వర్ణోత్సవ బ్రహ్మోత్సాలను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ముందు ప్రత్యేక యాగశాలనుఏర్పాటు చేశారు. వెంకటేశ్వరాలయం నుండి గాంధీచౌక్, వివేకానంద చౌరస్తా . జిల్లా కోర్టు వరకు స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరాన్ని రంపరంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. 19న భద్రచలానికి చెందిన వేగ, ఆగమ సాహిత్య సంగీత సారంగతులు శ్రీమాన్ కేఈ స్థలశాయి ఆచార్య స్వామి ఆధ్వర్యంలో ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తున్నారు. త్రిదండి శ్రీరామన్నరాయణ రామానుజ జియర్‌స్వామి ఆగమనం పూర్ణ కుంభ స్వాగతం నిర్వహించనున్నారు. 20న వైశాఖ బహుల అష్టమి చిన్న జియర్ స్వామి సన్నిదితలో తీర్థగోష్టి, ధ్యాన మందిరంలో నిర్వహించనున్నారు. సాయంత్రం 7గంటలకు భూనీల సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం, 21న శ్రీవారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న అష్టోత్తర శత ఘటాబిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైదిక నిర్వహణ మంగళగిరి యాదగిరి స్వామి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు . శనివారం సాయంత్రం అనుజ్ఞ పూర్వక విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనము, రక్షాబంధనము, రుత్వీగ్వరణము, మృత్సంగ్రహణము, అంకురారోహణ, అంకురార్పణ హవనం, గరుదాదివాసం, తీర్థ గోష్టి నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# భూ తగాదాలో దాడి చేశారన్నది అవాస్తవం

ఇటికాల పల్లి గ్రామ రైతుల ఆరోపణ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట** : మండలంలోని ఇటికాల పల్లి గ్రామంలో భూతగాదా విషయంలో కాస ఐలయ్యపై దాడి చేశామని సోషల్ మీడియాలో ప్రచారం చేసింది అవాస్తవమని బియ లింగయ్య, గ్రామ రైతులు స్పష్టం చేశారు. శనివారం వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం తన పట్టా భూమిలో చెట్లను తొలగిస్తున్న క్రమంలో పక్క రైతు కాసా ఐలయ్య అడ్డుపడగా నెట్టి వేసుకోవడం జరిగింది. ఈ విషయంపై గొడ్డలితో దాడి చేశారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వాస్తవాన్ని గమనించి నిజా నిజాలు తెలుసుకోవాలని అనవసరపు అభియోగాలు మోపకూడదని బియ లింగయ్య వెల్లడించారు. వారి వెంట గ్రామ రైతులు మాద సత్తయ్య, ఆలేరు ఓజాలు, సిద్దయ్య, కామల్ల సిద్దయ్య, దయాల సిద్దులు, వెంకటమ్మ, సత్తమ్మ, ఐలవ్వ, కొండవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తుల శోబాయాత్ర



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి** : లింగాలఘనపురం మండల కేంద్రంలోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో 41రోజులు హనుమాన్ భక్తులు మాల ధరించి నిత్యం పూజలు కొనసాగిస్తూ స్వామి వారికి కొలువు తీర్చుతుంటారు. శనివారం వీరాంజనేయస్వామి దేవాలయంలో నుండి ట్రాక్టర్‌లో హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటుచేసుకుని ఆంజనేయస్వామి భక్తులు రామభజనలతో కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అనిల్, సత్యం, రమేష్, శ్రీను, నరేష్, రేగు శ్రీను, రవి, కృష్ణ, నరేందర్, వెంకటేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 19న బిజెపి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు : రవికుమార్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్** : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ని ధైర్య సాహసాలతో విజయవంతం చేసిన భారత సైన్యానికి ధన్యవాదాలు తెలిపే సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ తిరంగా యాత్ర పై కార్యక్రమ కన్వీనర్ రత్నం సతీష్ షా అధ్యక్షతన సన్నాహక సమావేశం సత్యం కన్వెన్షన్ హాల్ హంటర్ రోడ్ లో నిర్వహించడం జరిగిందని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు. అలాగే ఈ సమావేశంలో ఈ నెల 22న భారత ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ రైల్వే స్టేషన్ ని వర్చువల్ గా ప్రారంభించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, అరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బైరి మురళికృష్ణ, గోగికర్ అనిల్ కుమార్, జిల్లా వివిధ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, కాసు శిల్పా, బైరీ నాగరాజు, కందిమల్ల మహేష్, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలను సందర్శించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి



**ప్రజాపక్షం/ఆత్మకూరు** : తిరుమలగిరి, ఆత్మకూరు గ్రామపంచాయతీలను శనివారం హన్మకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాకు రూ. 64 లక్షల వ్యయంతో చేపట్టే ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంటు యూనిట్లు రెండు కేటాయించడం జరిగింది. అందులో ఒకటి ఆత్మకూరు, రెండోది హసన్‌పర్తిలో నిర్మాణం చేపట్టుటకు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా ఆత్మకూరులో ఈ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించడం జరిగిందని ఈ వివరాలు పంపించినట్లయితే త్వరలోనే కలెక్టర్ ద్వారా మంజూరు చేయించి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ యూనిట్‌కు ఆత్మకూరు, దామెర, శాయంపేట, పరకాల, నడికూడ మండలాలను సమీకృతం చేయబడుతుందన్నారు. ఆత్మకూరు, తిరుమలగిరి గ్రామపంచాయతీల్లో నర్సరీ, వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను సందర్శించారు. వర్షకాలం మొదలయ్యేసరికి మొక్కలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉండాలని, అలాగే ప్రతీ గ్రామపంచాయతీలో 100 నుంచి 300 వరకు ఉపాధి హామీ కూలీలు ప్రతీ రోజు పనిచేసేలా చూడాలని అదేవిధంగా ప్రతీ రోజు రూ. 300 నుంచి 307 కూలీ వచ్చేలా మార్కింగ్ ఇచ్చి కొలతల ప్రకారం పని జరిగేలా చూడాలని ఎట్టి పరిస్థితుల్లో రూ. 250 కంటే తక్కువ పని చేయకూడదని కూలీలకు అతర్థమయ్యేలా చెప్పాలని, ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని కూలీలకు కనీస సౌకర్యాలు ఏర్పాటుచేసేలా, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ రాజిరెడ్డి, డీటీసీ శ్రీధర్, ఈసీ రాము, టీఏ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, అనూష, ఫీల్డ్ అసిస్టెంటు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ, ఎన్‌టిఎ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/ఆత్మకూరు** : ప్రజా ధరణ చూసి ఓర్వలేకే రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారని.. అక్రమ కేసులు ఎత్తివేసి క్షమాపణలు చెప్పాలని, దేశంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ దేశ ప్రజలకు అండగా నిలుస్తూ భరోసానిస్తున్న పార్లమెంటు ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి దేశంలో పెరుగుతున్న ప్రజాధారణ చూసి ఓర్వలేకనే బీజేపీ మోడీ ప్రభుత్వం, ఎన్డీఏ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ కేసులు పెడుతున్నారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మండి పడ్డారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ సూచనలతో శనివారం ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల దిష్టి బొమ్మను దహనం చేసి పెద్ద ఎత్తున మోడీ, బీజేపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి, దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, శ్రవణ్, ప్రవీణ్, రతన్, సయ్యద్ కరీం, అర్షం మురళీ, రాజు, విజయ్‌కుమార్, శ్రీశైలం, షరీఫ్, నేమ్రాత్, ప్రశాంత్, సతీష్, సందీప్, శ్రీధర్, వెంకటేశ్, క్రాంతి పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన



**ప్రజాపక్షం/వెంకటాపూర్** : మండల కేంద్రంలోని హనుమాన్ భక్తులు నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. ఈ నగర సంకీర్తన హనుమాన్ దేవాలయం నుండి మొదలుకొని గ్రామవీధులలో తిరిగి తిరిగి దేవాలయం వరకు కొనసాగింది. నగర సంకీర్తనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తి భావ గీతాలతో జై శ్రీరామ్ అనే నినాదాలతో వీధులు మారుమోగాయి. హనుమా భక్తులు మాట్లాడుతూ నగర సంకీర్తనకు వివిధ రకాలుగా సహకరించిన భక్తులకు ఆ భగవంతుని కృప కటాక్షాలు వారి కుటుంబానికి, వారికి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మహావీర్ శ్రీనివాస్, మహేందర్ గౌడ్, తిరుపతి, స్వాములు దేవేందర్, రాజు, అనిల్, వీనిల్, రమేష్, సాంబయ్య, రామాచారి, సదచారి, జానూ తో పాటు 100 మంది స్వాములు పాల్గొన్నారు..

# కల్వర్టు నిర్మాణంలో జాప్యం



మందకొడిగా సాగుతున్న పనులు

ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్** : హనుమకొండ జిల్లా కేంద్రంలో నగరం నడిబొడ్డున ఉన్న కల్వర్టు నిర్మాణంలో జాప్యంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. వివరాలకు వెళితే.. హనుమకొండ కేయూ క్రాస్ రోడ్ నుండి ప్రధాన రహదారి గుండా హనుమకొండ చౌరస్తా, కుమార్ పెల్లికి వెళ్లే రహదారి వెంబడి నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణం గత కొన్ని రోజులుగా మందకోడిగా సాగుతున్నది. పనుల జాప్యం కారణంగా కొత్తూరు వైపు, హనుమన్ నగర్ వైపుగా వెళ్లే ప్రయాణికులు నిత్యం వాహనాదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవడం జరుగుతుంది. గత నెల రోజుల క్రితం కల్వర్టు నిర్మాణం కోసం శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఇక్కడ స్థలం విషయంలో కొంత గందరగోళం ఏర్పడిన విషయం ఏర్పడింది. ఇక్కడే చేపల మార్కెట్‌ను సైతం నిర్వహిస్తున్నారు. పనుల ప్రారంభం తర్వాత నిర్మాణం పనుల్లో చాలా జాప్యం జరుగుతున్నదని ప్రజలు తీవ్ర ఆసనం వ్యక్తపరుస్తున్నారు. నిత్యం వేలాది మంది బాటసారులు వందలాది వాహనదారులు రోజు ప్రయాణించే మార్గం కావడం, కల్వర్టు నిర్మాణం జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్రం అసహనానికి గురి అవుతున్నారు. చుట్టూ తిరిగి వెళ్లడానికి ప్రజల అసౌకర్యానికి గురవుతున్నారు. తక్షణమే మున్సిపల్‌కు సంబంధించిన అధికారులు నిర్మాణ విషయంలో సంబంధించిన కాంట్రాక్టర్‌ను తొందరగా నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి** : జనగామ పట్టణానికి చెందిన వ్యాపారి లయన్స్‌క్లబ్ ఆబాద్ సభ్యుడు లయన్ మాదంశెట్టి లక్ష్మినారాయణ (71) శనివారం ఉదయం మృతిచెందారు. కుటుంబ సభ్యుల అనుమతితో నేత్ర దానం చేసి ఇరువురు అంధులకు చూపు కల్పించుటకు దోహదపడ్డారు. దీంతో మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ ఆబాద్ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, పూర్వ జిల్లా గవర్నర్‌లు లవకుమార్‌రెడ్డి, కన్న పరుశరాములు, తదితరులు సంతాపం ప్రకటించి నివాళులు అర్పించారు

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి** : హైధరాబాద్‌లోని జూబ్లిహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో సీఎంను ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్‌అయిన స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై సీఎంతో చర్చించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కడియం వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తదితరులున్నారు.

# మైనార్టి అడ్మిషన్లకు మత పెద్దలు సహకరించాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి** : జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఐదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో మైనార్టి అడ్మిషన్లకోసం ముస్లిం మత పెద్దలు, సోదరులు సహకరించాలని జిల్లా మైనార్టి సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టి రెసిడెన్షియల్ పాఠశాల , కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీంల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ముస్లీం సోదరులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె కుమారస్వామి, కళాశాల ప్రిన్సిపల్ అనిల్ బాబు, అధ్యాపకులు సల్మాన్, సిబ్బంది రామగిరి, సిద్దులు, ఫసి, తదితరులు పాల్గొన్నారు.

# రక్తపోటుపై అవగాహన కలిగి ఉండాలి




**ప్రజాపక్షం / తొర్రూరు** : ప్రపంచ రక్తపోటు పై అవగాహన కలిగి ఉండాలని ఏరియా ఆసుపత్రి వైద్యుడు చింత రమేశ్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ గతంలో వయస్సు పైబడిన వారు మాత్రమే రక్తపోటు సమస్యను ఎదుర్కొనే వారిని ప్రస్తుతం యుక్త వయస్సు వారు సైతం బాధితులుగా మారుతున్నారని అన్నారు. శారీరక శ్రమ తగ్గడం, ఉరుకుల పరుగుల జీవితం, ఆహార అలవాట్లు, అధికంగా ఉప్పు తీసుకోవడం, కొవ్వు పదార్థాలు భుజించడం, ఎక్కువ సమయం కూర్చునే జీవనశైలి, మద్యపానం వంటి అనేక అంశాలు రక్తపోటుకు కారణం అవుతాయన్నారు. శారీరక వ్యాయామం, బరువుకు తగిన స్థాయిలో నీరు తీసుకోవాలని తెలిపారు. కూరగాయలు, పండ్లు, పప్పులు, ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మీరాజ్, ప్రియాంక, నందన, మానస, డీపీఎంఓ వనాకర్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**నిర్మల్ పట్టణంలోని పుస్తకాల గోడౌన్ ను సందర్శించిన జిల్లా విద్యాధికారి పి.రామారావు అనంతరం ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.శనివారం రోజు జిల్లా లోని నిర్మల్ అర్బన్,నిర్మల్ రూరల్, సోన్,కుబీర్,మండలాలలోని కెజిబివిలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.ఆదివారం,సోమవారం మిగతా కెజిబివిలకు పంపిణీ చేస్తామనా న్రు.అలాగే షెడ్యూల్ ఇచ్చి,అన్ని మండలాలక పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేసారు. పుస్తక గోడౌన్ మేనేజర్ భాను మూర్తి,ఉపాధ్యాయులు,కెజిబివిల కుల ప్రత్యేకఅధికారులుపాల్గొన్నారు.

## బిజెపి మండల నూతన కార్యవర్గం ఎన్నిక..

**ప్రజాపక్షం/సోన్:**బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు భారతియ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ ఆధ్వర్యంలో సోన్ మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి తెలిపారు.వీరు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతం కోసం తమ వంతుగా పూర్తి స్థాయిలో కృషి చేయాలని అన్నారు.పెసరి గణేష్,బోనగిరి గంగయ్య, మద్దెల గంగాధర్,ఎలుగు విజయ లు ఉపాధ్యక్షులుగాను,సుంచు నవీన్,మామిడాల సంతోష్‌లు ప్రధాన కార్యదర్శులుగాను, మేకల మల్లేష్,జక్క ప్రశాంత్,బద్ధం గంగారెడ్డి,అటాక్ శైలజలు కార్యదర్శులుగా ను, కొటూరి లావణ్య ట్రెజరీ గాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సభ్యులందరికీ మార గంగారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంతర్జాతీయ అందాల పోటీల సందర్శన..

**ప్రజాపక్షం/బెల్లంపల్లి:**తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో మే 10 నుండి 31 వరకు నిర్వహిసున్న ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ అందాల పోటీలను సందర్శించే అరుదైన అవకాశం బెల్లంపల్లికి చెందిన ఒక విద్యార్థికి లభించింది. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పించింది. ఈ మేరకు, షేక్‌పేట్ సిఇఒలో చదువుతున్న బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రథమ్ పాండే మే 10న మొదటిసారి క్రీడలను వీక్షించాడు. తిరిగి అతనికి మరో అవకాశం లభించడంతో శనివారం కూడా క్రీడలను సందర్శించాడు.

# శాశ్వత పరిష్కారం కోసం చర్యలు



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:**నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు శనివారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిర్వహణ విభాగం డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ లతో కలిసి కాలనీలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యటంచారు.కాలనీవాసులతో ముఖాముఖీగా మాట్లాడి వరదల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరంగా అధికారులు తెలుసుకున్నారు.గత కొంత కాలంగా ప్రతి ఏటా వర్షాకాలంలో తీవ్రంగా వరదలు సంభవిస్తున్నాయని,దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు పేర్కొన్నారు.అధిక వర్షపాతం కారణంగా వరద ముప్పు తలెత్తుతుందని,పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్ వల్ల నీటి ప్రవాహం వరదనీరు కాలనిలో చేరుతుందని కలెక్టర్ తెలిపారు.చెక్‌డ్యామ్ ఎత్తు తగ్గించేందుకు అనుమతులు లభించాయని తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం గతంలో సంభవించిన వరదల ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వాటి తీవ్రతను అధికారులకు వివరించారు.అంతకు ముందు జిల్లా పర్యటన కు వచ్చిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ పూలమొక్క ను అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,తహసిల్దార్ రాజు,రెవెనూ,మున్సిపల్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**వాగు చుట్టూ వానకట్ట వేస్తే తప్ప ముప్పు తప్పదా..?**

జిఎన్ఆర్ కాలనీకి వరద ముప్పు రాకుండా ఉండాలంటే వాగుచుట్టు వానకట్ట ఏర్పాటు చేయాలని,చెక్ డ్యాం పూర్తిగా తొలగించాలని,అప్పుడే కొంత మేరకు ముప్పు తగ్గుతుందని,పలువురు కాలనీ వాసులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ప్రతి ఏటా అధికారులు పర్యటించడం తప్ప సమస్య పరిష్కారానికి మార్గం చూపడం లేదని,వర్షాకాలం వచ్చిందంటే ఇల్లు వదిలి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కరించాలని అధికారులకు కాలనీవాసులు మొరపెట్టుకున్నారు.

# అటవీ సాగు భూముల నుండి గెంటి వేయడం ఆపాలి..

### కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**తరతరాలుగా అటవీ భూములను సాగు చేసుకుంటూ బ్రతుకుతున్న పేదలను ఆ భూముల నుంచి వెళ్ళగొట్టే ఫారెస్ట్ అధికారులు చర్యలు ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే.రాజు డిమాండ్ చేశారు.శనివారం నిర్మల్ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి,ఎఒకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా ఆదివాసులు,గిరిజనులు, ఇతర పేదలు అడవుల్లో జీవిస్తూ అడవి భూముల మీద ఆధారపడి జీవిస్తున్నారు.2006 అటవీ హక్కుల చట్టం వచ్చి భూములు సర్వే జరిగిన, ఇప్పటికీ సాగు చేసుకుంటున్న పేదలకు హక్కు పత్రాలు అందలేదు.వారికి ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు.రుణాలు,రుణ మాఫీలు,బ్యాంకులోన్లు,లేక చాలా ఇబ్బంది పడుతున్నారు.ఈ సందర్భంలో ఫారెస్ట్ అధికారులు భూముల నుంచి వెళ్లగొడతామని ఖానాపూర్,కడెం మండలాల పరిధి లోని పేదలను బెదిరిస్తున్నారు.ఇది తగదు అని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సాగు చేస్తున్న వారికి పట్టాలు ఇస్తామని చెప్పేసి చెబుతుంటే అధికారులు దానికి విరుద్ధంగా భూముల నుంచి వెళ్ళగొట్టే పనిచేయడం దారుణమని,భూములను నిలుపుకునే విధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేవంత్ ప్రభుత్వం ఆడబిడ్డలను మోసం చేసింది



**ప్రజాపక్షం /బెల్లంపల్లి:**ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రేవంత్ ప్రభుత్వం రాష్ట్ర ఆడబిడ్డలను మోసం చేసిందని ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా తులం బంగారం, ఇంటింటికీ మహిళలకు రూ. 2,500 పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. అందాల పోటీల పేరుతో కోట్లాది రూపాయలు వృథా చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ. 1,00,116తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. అందాల పోటీల పేరుతో 3,270 తులాల బంగారాన్ని ఇతర దేశాల్లోని ఆడపడుచులకు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మహిళలకు ఇంటికి రూ. 2,500 పెన్షన్ ఇస్తానని రేవంత్ ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. చదువుకుంటున్న ప్రతి యువతికి స్కూటీ ఇస్తానని కూడా హామీ ఇచ్చి విస్మరించిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్, తోగరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం తడిసిన ధాన్యం..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలం వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని రాత్రి కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి .పలువురు రైతులు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగాధాన్యం తడిసి ముద్దవుతుందని మొలకలు వస్తాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ కేంద్రాలలోని ధాన్యాన్ని వేగవంతం చేయాలని పలువురు రైతులు కోరారు.

## మద్యం తాగి వాహనం నడిపితే జరిమానా, జైలు శిక్ష

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :**మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని జిల్లా ఎస్‌పి డి.వి. శ్రీనివాస రావు శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. గడిచిన నాలుగు నెలల్లో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 1785 మందిపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించగా, కోర్టు ద్వారా 646 మందికి రూ. 9,33,331 జరిమానా విధించడం జరిగిందని, ప్రస్తుతం 1139 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన వెల్లడించారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైతే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేయాల్సిందిగా రవాణా శాఖ అధికారులకు సిఫార్సు చేస్తామని ఎస్‌పి పేర్కొన్నారు.

## మొక్కల పెరుగుదలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి: ఎంపిడిఒ

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :**నర్సరీలో మొక్కల పెరుగుదలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని బారెగూడ గ్రామ పంచాయతీ నర్సరీని శనివారం ఆయన సందర్శించి మొక్కల పెరుగుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ నర్సరీలో పెంచుతున్న అన్ని రకాల మొక్కలను సంరక్షించడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అన్నారు. మొక్కలను జాగ్రత్తగా పెంచాలని, వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని అందించాలని సూచించారు. నర్సరీలో కలుపు మొక్కలను తొలగించి మొలకెత్తని ఖాళీ సంచులలో విత్తనాలు లేదా నారు తెప్పించి వంద శాతం మొక్కలు ఉండే విధంగా చూసుకోవాలని కార్యదర్శికి సూచించారు. ఎంపిడిఒ వెంట ఎపిఒ చంద్రశేఖర్, కార్యదర్శి విలాస్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

# అభివృద్ధికి అడ్డుపుల్ల ప్రేమ్ సాగర్ రావు

### దివాకర్ రావు సంచలన ఆరోపణలు

**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి:**మంచిర్యాల ఎంఎల్ఏ ప్రేమ్ సాగర్ రావు తన వ్యక్తిగత స్వార్థం కోసం అభివృద్ధి పనులను అడ్డుకుంటూ ప్రజలను బలి చేస్తున్నారని మాజీ ఎంఎల్ఏ నడిపెల్లి దివాకర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అక్రమాలు, అభివృద్ధి పనుల విషయంలో ఆయన వైఖరిపై తీవ్రంగా మండిపడ్డారు. మంచిర్యాల పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ ఆరోపణలు చేశారు. దివాకర్ రావు మాట్లాడుతూ తాను ఎంఎల్ఎగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మంచిర్యాల నియోజకవర్గానికి ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారా మంజూరు చేయించిన మంచిర్యాల, అంతర్గాం బ్రిడ్జి ప్రజల ప్రయోజనాలకు ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే మంచిర్యాల నుంచి కరీంనగర్‌కు 18 కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుత ఎంఎల్ఏ ప్రేమ్ సాగర్ తన ద్వేషపూరిత ధోరణితో ఈ ప్రాజెక్టును నిలిపివేసి ప్రజలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం కొనసాగితే తనకు మంచి పేరు వస్తుందని భావించిన ప్రేమ్ సాగర్, దాన్ని అడ్డుకోవడమే కాకుండా ప్రాజెక్టును పక్కదారి పట్టించారని విమర్శించారు. ప్రజల అవసరాలను పట్టించుకోకుండా, అభివృద్ధిని తన వ్యక్తిగత స్వార్థానికి బలి చేశారని ఆరోపించారు. మహాప్రస్థానం నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, నాలుగు కోట్ల రూపాయల ప్రాజెక్టు ఖర్చును 11 కోట్ల రూపాయలకు పెంచి ఆడంబరాలకు ఆస్కారమిచ్చారని విమర్శించారు. ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా ద్వారా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. మహాప్రస్థానం నిర్మాణానికి కేటాయించిన భూమిని కూడా 2014లో తానే అక్రమార్కుల నుంచి కాపాడి ప్రభుత్వానికి అప్పగించానని దివాకర్ రావు గుర్తు చేశారు. మంచిర్యాల నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పేరుతో తన నిధులను మారుస్తూ ప్రజల నమ్మకాన్ని వంచిస్తున్నారని ప్రేమ్ సాగర్ రావుపై ఆరోపణలు గుప్పించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కోసం దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 2025 26 విద్యాసంవత్సరం గాను రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ పథకంలో భాగంగా ఉత్తమ పాఠశాలల ఎంపిక చేయడానికి జగిత్యాల జిల్లాలోని ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల నుండి దరఖాస్తుల ఆహ్వానించడం జరుగుతుందని ఇందుకుగాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజన వసతితో పాటు, రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాములకు గాను ప్రతి విద్యార్థికి 42000/ రూపాయల చొప్పున చెల్లించబడును. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నాన్ రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాములకు గాను ప్రతి విద్యార్థికి 28000/ రూపాయల చొప్పున చెల్లించబడును. దరఖాస్తుఫారముల కొరకు షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయం మొదటి అంతస్తు నందు 128 నెంబర్ కార్యాలయంలో సంప్రదించగలరు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను ఈ నెల 31 తేదీ వరకు మాత్రమే ఈ కార్యాలయం నందు స్వీకరించబడును అని, ఇట్టి అవకాశాన్ని జగిత్యాల జిల్లాలోని ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు సద్వినియోగం చేసుకోగలరని జగిత్యాల జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టాలని మంత్రికి వినతి పత్రం



**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:** ప్రభుత్వ,పంచాయతీరాజ్ పాఠశాలలలో పదవి విరమణ ద్వారా ఏర్పడిన ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నందున విద్యార్థులకు విద్యాబోధనకు ఆటంకం ఏర్పడకుండా విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవియన్ రాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దన్నపునేని వేణుగోపాలరావు శనివారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సముకూలంగా స్పందించి విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, తమ సమస్యలను తెలుపగా స్పందించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# పల్లవి ఆసుపత్రిలో అరుదైన రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ



**ప్రజాపక్షం / మంచిర్యాల:**జిల్లా కేంద్రంలోని పల్లవి ఆసుపత్రి ఎముకలు, కీళ్ల వైద్య నిపుణుడు బొల్లబత్తిని రాజు, ఎడమ కాలి తుంటి భాగం సమస్యతో బాధపడుతున్న ఓ పేషెంట్‌కు అరుదైన రివిజన్ హిప్ రిప్లేస్ మెంట్ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. రామకృష్ణాపూర్‌కు చెందిన భాగ్యలక్ష్మి (42)కి 15 సంవత్సరాల క్రితం ఎడమ కాలి తుంటి భాగానికి హిప్ రిప్లేస్‌మెంట్ ఆపరేషన్ జరిగింది. అయితే, ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ అదే భాగంలో సమస్య రావడంతో గత పది సంవత్సరాలుగా ఆమె తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్న భాగ్యలక్ష్మి, బెల్లంపల్లి చౌరస్తా సమీపంలోని పల్లవి ఆసుపత్రిని సంప్రదించారు. ఆమెను పరీక్షించిన డాక్టర్ రాజు, గతంలో ఆపరేషన్ చేసిన చోటే మళ్లీ సమస్య తలెత్తిందని గుర్తించారు. తిరిగి సర్జరీ చేయడమే సరైన పరిష్కారమని ఆయన భాగ్యలక్ష్మికి సూచించారు. వారి అంగీకారంతో వైద్యులు విజయవంతంగా రివిజన్ హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీని పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ ఇలాంటి రివిజన్ సర్జరీలు చాలా అరుదని, హైదరాబాద్ వంటి నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే చేస్తారని, దీనికి లక్షలాది రూపాయలు ఖర్చవుతుందని తెలిపారు. భాగ్యలక్ష్మి కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని తాము ఆపరేషన్ చేశామని, ఆమె నెల రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్ద నగరాల్లో లభించే వైద్య సేవలను తమ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని, హిప్ రిప్లేస్‌మెంట్ చేయించుకున్న కొందరిలో రివిజన్ లేదా రీరివిజన్ సర్జరీలు అవసరం కావచ్చని, రోగులు వైద్యుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పల్లవి ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణురాలు, నిర్వాహకుడు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామంగా చంద్రయ్యపల్లె ఏర్పాటు



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:**ముప్పై ఏండ్ల క్రితం గ్రామపంచాయితీగా ఏర్పాటుకాబడ్డ బుగ్గారం మండలం చంద్రయ్యపల్లె రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయకపోవడంతో వివిధర కాల పన్నులు మూలంగా వచ్చే ఆదాయం లేక చంద్రయ్యపల్లె జిపి నష్టపోతున్నామని చంద్రయ్యపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్‌రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. శనివారం బుగ్గారంలో జరిగిన భూభారతి అవగాహన సదస్సుకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలిసితో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా కిషన్‌రెడ్డి చంద్రయ్యపల్లెను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని గ్రామప్రజల పక్షాన వినతిపత్రం అందజేశారు. 1995లో బుగ్గారం గ్రామపంచాయితీ నుండి చంద్రయ్యపల్లె వేరు చేయబడి కొత్త గ్రామపంచాయితీగా ఏర్పడిందని కిషన్‌రెడ్డి తెలిపారు. భూముల క్రయ విక్రయాలు రైతుల చేసినప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో వచ్చే ఆదాయంతో పాటు మైనింగ్ ఇసుక రెవెన్యూ ఆదాయం అంత పాత పంచాయితీకే వెళ్తుందని దాంతో ఆదాయం లేక చంద్రయ్యపల్లె పంచాయితీ వెల వెల బోతుందని ఆందోళన వ్యక్తం చేశా రు. అలాగే గ్రామంలో రేషన్‌షాపు అందుబాటులో లేద ని చిన్నపూర్ వెళ్లి రేషన్ సరుకులు తీసుకురావడం ఆం దోళనగా వ్యక్తం చేశారు. చంద్రయ్యపల్లెలో ఎంపీ, ఎంఎల్ఏ ఎన్నికల కోసం గ్రామంలోనే పోలింగ్ బూత్ ఏర్పాటు చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బుగ్గారం వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడం ఇబ్బంది అవుతుందని ఈ విషయంలో ప్రభుత్వ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండలంలోని అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసిందని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. చంద్రయ్య పల్లె రేషన్ షాపు, పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడంతో పాటు రెవెన్యూ విలేజ్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి రెవెన్యూ మంత్రి ని కోరారు.

## రక్తపోటుపై నెల రోజుల అవగాహన కార్యక్రమాలు



**ప్రజాపక్షం/ మంచిర్యాల:**జిల్లాలో అసంక్రమణ వ్యాధుల నివారణలో భాగంగా రక్తపోటు (బ్లడ్ ప్రెషర్)పై శనివారం నుండి నెల రోజుల పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ (అసంక్రమణ వ్యాధులు) డాక్టర్ అప్పల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాత మంచిర్యాల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మూడు బస్తీ దవాఖానాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తపోటుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆరోగ్య ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘాల సహకారంతో ప్రజల్లో రక్తపోటుపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ రక్తపోటు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. రక్తపోటుపై అవగాహనతో పాటు ప్రభుత్వపరంగా అందిస్తున్న మందుల గురించి కూడా ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ ప్రతాప్, డాక్టర్ అమన్ అల్లాడి, శ్రీనివాస్, లింగారెడ్డి, నరసింహస్వామి, ప్రశాంత్ మూర్తి, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్, ఎంసెట్ కోచింగ్ దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :**2025, 26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో (ఇంటర్, ఎంసెట్ కోచింగ్) ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 మార్చిలో జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 7 జిపిఎ కంటే ఎక్కువ మార్కులు సాధించిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఇబిసి, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఎయిడెడ్, ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, నవోదయ, ఆదర్శ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తు చేసే విద్యార్థులు తప్పనిసరిగా గత 7 సంవత్సరాల స్టడీ సర్టిఫికెట్లు, మీ సేవ నుండి పొందిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 10వ తరగతి మెమో, ఆధార్, రేషన్ కార్డులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రారంభమైన స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైనాయి. వైశాఖ బహుళ పంచమి శనివారం 6గంటలకు వేద మంత్రోచ్చరణల మధ్య ఉత్సవాలు ఆరంభించారు. సిద్దిపేట వెంకటేశ్వరాస్వామి స్వర్ణోత్సవ బ్రహ్మోత్సాలను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ముందు ప్రత్యేక యాగశాలనుఏర్పాటు చేశారు. వెంకటేశ్వరాలయం నుండి గాంధీచౌక్, వివేకానంద చౌరస్తా . జిల్లా కోర్టు వరకు స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరాన్ని రంపరంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. 19న భద్రచలానికి చెందిన వేగ, ఆగమ సాహిత్య సంగీత సారంగతులు శ్రీమాన్ కేఈ స్థలశాయి ఆచార్య స్వామి ఆధ్వర్యంలో ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తున్నారు. త్రిదండి శ్రీరామన్నరాయణ రామానుజ జియర్‌స్వామి ఆగమనం పూర్ణ కుంభ స్వాగతం నిర్వహించనున్నారు. 20న వైశాఖ బహుల అష్టమి చిన్న జియర్‌స్వామి సన్నిదితలో తీర్థగోష్టి, ధ్యాన మందిరంలో నిర్వహించనున్నారు. సాయంత్రం 7గంటలకు భూనీల సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం, 21న శ్రీవారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న అష్టోత్తర శత ఘటాబిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైదిక నిర్వహణ మంగళగిరి యాదగిరి స్వామి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు . శనివారం సాయంత్రం అనుజ్ఞ పూర్వక విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనము, రుత్విగ్వరణము, మృత్సంగ్రహణము, అంకురారోహణ, అంకురార్పణ హవనం, గరుదాదివాసం, తీర్థ గోష్టి నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.